15-09-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు రుద్ర జ్ఞాన యజ్ఞములో కూర్చున్నారు, రుద్రుడైన శివబాబా మీకు ఏదైతే వినిపిస్తున్నారో దానిని మీరు విని ఇతరులకు తప్పకుండా వినిపించాలి"

ప్రశ్న:- తండ్రి కూడా యజ్ఞాన్ని రచించారు మరియు మనుష్యులు కూడా యజ్ఞాలను రచిస్తారు - ఈ రెండింటిలోనూ ముఖ్యమైన తేడా ఏమిటి?

జవాబు:- మనుష్యులు శాంతి ఏర్పడాలని అనగా వినాశనం జరగకూడదని రుద్ర యజ్ఞాన్ని రచిస్తారు కానీ తండ్రి ఈ యజ్ఞము నుండి వినాశ జ్వాల వెలువడి భారత్ స్వర్గముగా తయారవ్వాలని రుద్ర యజ్ఞాన్ని రచించారు. తండ్రి రచించిన ఈ రుద్ర జ్ఞాన యజ్ఞము ద్వారా మీరు నరుని నుండి నారాయణునిగా అనగా మనుష్యుల నుండి దేవతలుగా అవుతారు. ఆ యజ్ఞము ద్వారానైతే ఎటువంటి ప్రాప్తి కలుగదు.

పాట:- నిన్ను పిలవాలని నా మనస్సు కోరుకుంటోంది... (తుమ్హారే భులానే కో జీ చాహ్తా హై...)

ఓం శాంతి. ఇది ఎంత మధురమైన పాట మరియు ఎంత అర్థ సహితముగా ఉంది, విశాలబుద్ధి కలవారు ఎవరైతే ఉంటారో, వారు బాగా అర్థం చేసుకోగలుగుతారు. బుద్ధి కూడా నంబరువారుగా ఉంటుంది కదా. ఉత్తమముగా, మధ్యమముగా, కనిష్టముగా ఉంటుంది. ఉత్తమ బుద్ధి కలవారు దీని అర్థాన్ని బాగా అర్థం చేసుకోగలుగుతారు. నిన్ను పిలవాలని నా మనస్సు కోరుకుంటోంది - ఈ విధంగా ఎవరు తలచుకుంటారు? (పిల్లలు). ఏ పిల్లలు? పిల్లలైతే ఎంతోమంది ఉన్నారు. ఎవరైతే బ్రాహ్మణులుగా అయ్యారో, ఎవరైతే ఒకప్పుడు దేవతలుగా ఉండేవారో, ఎవరైతే పూర్తి 84 జన్మలు తీసుకున్నారో, వారే అందరికన్నా ఎక్కువగా పిలిచారు. వారే శివుడు లేక సోమనాథుని మందిరాన్ని స్థాపన చేస్తారు. ఒకప్పుడు పూజ్య దేవీ-దేవతలుగా ఉన్న మనమే ఇప్పుడు పూజారులుగా అయ్యామని నిరూపించబడుతుంది. తప్పకుండా మనం పూజ్యులుగా ఉండేవారము, తర్వాత పూజారులుగా అయ్యాము, కావుననే సోమనాథుడైన శివునికి పూజ చేస్తాము. రుద్ర యజ్ఞాలు ఎన్నో రచిస్తారు, రుద్ర జ్ఞాన యజ్ఞాన్ని ఎప్పుడూ రచించరు. రుద్ర యజ్ఞము అన్న పేరును పెడతారు. ఇప్పుడు కూడా రుద్ర యజ్ఞాలను రచిస్తున్నారు. రుద్రుడు ఎవరు, రుద్రుడు ఎప్పుడైనా యజ్ఞాన్ని రచించారా, ఎలా రచించారు, దాని ద్వారా ఏ సిద్ధి లభించింది - ఇది మీరు చాలా బాగా అర్థం చేయించవచ్చు. ఈ విషయాల గురించి ఎవ్వరికీ తెలియదు. మీకు ఇప్పుడు జ్ఞానమనే మూడవ నేత్రము లభించింది. పరమపిత పరమాత్మ తప్ప జ్ఞానమనే మూడవ నేత్రాన్ని ఇంకెవ్వరూ ఇవ్వలేరు. జ్ఞాన సాగరుడు అని పరమపిత పరమాత్మనే మహిమ చేస్తారు. మనుష్యులను జ్ఞాన సాగరుడు అని అనలేరు. మనకు తాతగారి నుండి వారసత్వం లభిస్తోందని ఇప్పుడు మీకు తెలుసు. వారినే తలచుకుంటారు - బాబా, మీరు వచ్చి అవినాశీ జ్ఞాన రత్నాలను దానం చేయండి, అప్పుడు మేము కూడా దానం తీసుకొని ఇతరులకు దానం చేస్తాము. ఇది చాలా సహజము. కేవలం - మీకు ఇద్దరు తండ్రులు ఉన్నారు అని స్మృతిని కలిగిస్తారు. భక్తి మార్గములో ఇద్దరు తండ్రులు ఉంటారు. సత్య, త్రేతాయుగాలలో లౌకిక తండ్రి మాత్రమే ఉంటారు. అక్కడి వారసత్వాన్ని కూడా మీరు ఈ సమయపు పురుషార్థానుసారముగానే పొందుతారు. కావున పిల్లలైన మీ బుద్ధి పని చేయాలి. అటువంటి స్థానాలకు వెళ్ళి ఇలా అడగాలి - రుద్ర యజ్ఞాన్ని ఎవరు రచించారు, అది రుద్ర జ్ఞాన యజ్ఞమా లేక రుద్ర యజ్ఞమా? దాని యథార్థమైన పేరు రుద్ర జ్ఞాన యజ్ఞము. రుద్రుడైతే నిరాకారుడు. వారు యజ్ఞాన్ని ఎలా రచిస్తారు? తప్పకుండా శరీరాన్ని ధారణ చేయవలసి ఉంటుంది. దక్ష ప్రజాపతి యజ్ఞాన్ని కూడా చేస్తూ వచ్చారు. దక్ష ప్రజాపతి, యజ్ఞములో అశ్వాన్ని స్వాహా చేసినట్లుగా చూపిస్తారు. గుర్రాన్ని ముక్కలు, ముక్కలుగా చేసి కాలుస్తారు. దానిని దక్ష ప్రజాపతి యజ్ఞము అని అంటారు. ఇది మీకు ఇప్పుడు తెలుసు కావున - ఇది ఏ యజ్ఞము అన్నది మీరు అక్కడ వ్రాయాలి. ఎంతో ఆర్భాటంగా యజ్ఞం చేస్తారు. ఎంతో ధనం ఖర్చు చేస్తారు. పెద్ద-పెద్ద వ్యక్తులు దానం చేస్తారు. కొందరు 100 ఇస్తే కొందరు 500 ఇస్తారు. ఈ రుద్ర జ్ఞాన యజ్ఞములోనైతే మీరంతా స్వాహా అవుతారు. ఆ యజ్ఞంలోనైతే వారు కొద్ది-కొద్దిగా ధనం తీసి ఖర్చు చేస్తారు, ఆ బ్రాహ్మణునికి దక్షిణ లభిస్తుంది. ఇక్కడైతే మీరు స్వాహా అవ్వవలసి ఉంటుంది. అక్కడ స్వాహా అయ్యే విషయమేదీ ఉండదు. ఇక్కడ పిల్లలు అంటారు - బాబా తనువు, మనస్సు, ధనము సహితముగా నేను వస్తాను. అక్కడ ఈ విధంగా అనరు. ఆహుతి చేసేటప్పుడు ఎప్పుడూ ఈ విధంగా అనరు. హారతి మొదలైనవి ఇస్తారు, చందాలు మొదలైనవి ఖర్చు చేస్తారు. పెద్ద-పెద్ద వారి నుండి తీసుకుంటారు. ఈ రుద్ర జ్ఞాన యజ్ఞము నుండే వినాశ జ్వాల ప్రజ్వలితమయ్యిందని పిల్లలైన మీకు తెలుసు. వారు యజ్ఞాలను శాంతి కొరకు రచిస్తారు, వినాశనం కొరకు కాదు. అక్కడ శాంతి కొరకు ఎంతో శబ్దం చేస్తారు. శాంతి అయితే

మొత్తం ప్రపంచమంతా కావాలి కదా. పరమాత్మ శాంతి సాగరుడు. పిల్లలైన మీకు అర్థాన్ని వివరించడం జరుగుతుంది. వార్తాపత్రికలు చదివినప్పుడు మనం అందరికీ ఎలా అర్థం చేయించాలి అన్న ఆలోచన నడవాలి.

బి.కే.లు దుకాణాలను ఏ విధంగా సంభాళిస్తున్నారు అన్నది తండ్రికి తెలుసు. సేటు యొక్క ఏ దుకాణము బాగా నడుస్తుంది, ఏ మేనేజర్ బాగున్నారు అన్నది - బెల్లముకే తెలుసు, బెల్లము సంచికే తెలుసు. ఈ బ్రహ్మ బెల్లము సంచి వంటివారు. ఇవి చాలా రమణీకమైన విషయాలు. రుద్ర జ్ఞాన యజ్ఞము నుండి వినాశ జ్వాల వెలువడినట్లుగా ఈ యజ్ఞము గురించి వ్రాయబడి ఉంది. వారు శాంతి కొరకు యజ్ఞాలను రచిస్తారు. ఇది సత్యాతి-సత్యమైన యజ్ఞము. ఆ బ్రాహ్మణులకు అనేకమంది సేటులు ఉంటారు. బ్రాహ్మణులైన మీకు మాత్రం ఒకే సేటు ఉన్నారు. తండ్రి రుద్రుడు. రుద్రుడైన తండ్రి అని అన్నా, శివుడు అని అన్నా, సోమనాథుడు అని అన్నా, జ్ఞాన యజ్ఞాన్ని రచించింది వారే. ఆ యజ్ఞములో మీరు కూర్చున్నారు. ఆ యజ్ఞాలైతే 3, 4 రోజులు జరుగుతాయి. మీ ఈ రుద్ర జ్ఞాన యజ్ఞము చాలా పెద్దది. దీనికి సమయం పడుతుంది. ఇది నరుని నుండి నారాయణునిగా మరియు మనుష్యుల నుండి దేవతలుగా తయారయ్యే యజ్ఞము. వారు ఈ విధంగా అనరు. వారిని ఏ విధంగా అప్రమత్తం చేయాలి అనేది తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు. మీరు పెద్ద-పెద్ద వారికి చెప్పండి - మీరు ఈ యజ్ఞమునేదైతే రచిస్తున్నారో, ఇందులో పొరపాటు ఉంది. పరమపిత పరమాత్మ కల్ప-కల్పమూ సంగమములో వస్తారు. శాస్త్రాలలో ప్రతి యుగము అని వ్రాసేసారు. ఈ పొరపాటు చేసారు. అలాగే రుద్ర యజ్ఞాన్ని రచిస్తారు. వాస్తవానికి అది రుద్ర జ్ఞాన యజ్ఞము. శివుని పేరు రుద్రుడు. వారే జ్ఞాన యజ్ఞాన్ని రచించారు. ఏ విధంగా ఇబ్రహీం తన ఇస్లాం ధర్మాన్ని స్థాపన చేసారు, బుద్ధుడు బౌద్ధ ధర్మాన్ని స్థాపన చేసారు, అలాగే రుద్రునిది జ్ఞాన యజ్ఞము, దీని నుండి వినాశ జ్వాల ప్రజ్వలితమవుతుంది. వారు శాంతి కొరకు యజ్ఞాలను రచిస్తారు అనగా వినాశనాన్ని కోరుకోరు. స్వర్గం యొక్క స్థాపన కొరకు నరకం యొక్క వినాశనం జరుగుతుంది అంటే అది మంచిదే కదా.

భారత్ అవినాశీ ఖండము. తప్పకుండా భారత్ యొక్క మనుష్య సాంప్రదాయము చాలా ఎక్కువగా ఉండాలి. ఆది సనాతన దేవీ-దేవతా ధర్మము ఉండేది, అది ప్రారంభమై మొత్తం కల్పం పూర్తయ్యింది. శాస్త్రాలలో 33 కోట్లమంది దేవతలు అని వ్రాసారు. కానీ ఈ విషయాన్ని అర్థం చేయించాలి - తప్పకుండా ఇతర ధర్మాల వారి కన్నా దేవతా ధర్మం వారి జనాభా ఎక్కువ ఉంటుంది కాకపోతే వారంతా కన్వర్ట్ అయిపోయారు కాబట్టి ఇక పెరిగినట్లుగా ఎలా కనిపిస్తుంది. ఎంతోమంది వెళ్ళి బౌద్ధులుగా, క్రిస్టియన్లుగా, ముసల్మానులు మొదలైనవారిగా అయ్యారు, అందుకే సంఖ్య తగ్గిపోతుంది. ఇది కూడా డ్రామాయే. ఇందులో అర్థం చేసుకునేందుకు చాలా విశాలబుద్ధి కావాలి. బుద్ధిలో జ్ఞానం కూర్చోనంతవరకు కేవలం అర్పణమైతే లాభమేముంది? అర్పణమైతే ఎంతోమంది అవుతారు కానీ ఎవరైతే బాగా ధారణ చేసి చేయిస్తారో, ప్రజలను తయారుచేస్తారో, వారే మంచి పదవిని పొందగలుగుతారు.

నిన్ను పిలవాలని నా మనస్సు కోరుకుంటోంది... అన్న ఈ పాట కరెక్టుగా ఉంది. అందరికన్నా ముందు 84 జన్మలు ఎవరు తీసుకుని ఉంటారు? ఎవరైతే మొట్టమొదట ఉండేవారో, వారు దేవీ-దేవతలు. అది కూడా భారత్ లో ఉండేవారు. ఇప్పుడైతే ఒక్కొక్కరు ఒక్కో వైపుకు కన్వర్ట్ అయిపోయారు. ఎంతోమంది భారత్ నుండి బయటకు వెళ్ళిపోయారు. లేదంటే వాస్తవానికి భారత్ అంతటి అత్యంత పెద్ద తీర్థ స్థానం ఇంకేదీ లేదు. మిగిలిన ధర్మ స్థాపకులంతా ఎవరైతే ఉన్నారో, వారిని కూడా పావనంగా తయారుచేసేందుకు భగవంతుడు భారత్ లోకి రావలసి ఉంటుంది ఎందుకంటే అందరూ పతితులుగా ఉన్నారు, అందరినీ పావనంగా తయారుచేసేవారు ఒక్కరే. ఇది మీకు తెలుసు. మీలో కూడా నంబరువారుగా యథార్థ రీతిగా తెలుసుకోగలుగుతారు. మేము రుద్ర జ్ఞాన యజ్ఞములో కూర్చున్నాము అని మీరు అంటారు. ఈ విధంగా ఇంత సమయం కూర్చుని ఉండేటువంటి యజ్ఞము ఇంకేదైనా ఉంటుందా? మీరు కూర్చొని ఏం చేస్తారు? రుద్రుడు ఏ జ్ఞానాన్ని అయితే వినిపిస్తారో దానిని వింటూనే ఉంటారు. ఎప్పటివరకైతే రుద్రుడైన బాబా ఈ శరీరములో ఉన్నారో, అప్పటివరకూ వినిపిస్తూనే ఉంటారు. ప్రజాపిత బ్రహ్మ కూడా తప్పకుండా ఇక్కడే ఉంటారు కదా. బ్రహ్మ యొక్క పగలు మరియు బ్రహ్మ యొక్క రాత్రి మహిమ చేయబడ్డాయి. సూక్ష్మవతనవాసి అయిన బ్రహ్మ విషయంలోనైతే పగలు మరియు రాత్రి అని అనరు కదా. వారు సూక్ష్మవతనవాసి అయిన దేవత. రాత్రి మరియు పగలు అన్న ప్రశ్న ఇక్కడికి సంబంధించినది. బ్రహ్మ యొక్క రాత్రి అనగా పతితము, మళ్ళీ వారే పావనంగా అయినప్పుడు పగలు వస్తుంది. బ్రహ్మను కూడా పావనంగా తయారుచేసేవారు ఆ ఒక్క సద్గురువే. సత్యమైన బాబా, సత్యమైన శిక్షకుడు, సద్గురువు ముగ్గురూ కలిసి ఉన్నారు. మొదట తప్పకుండా తండ్రికి పిల్లలుగా ఉంటారు, ఆ తర్వాత పదవి టీచర్ ద్వారా పొందుతారు. నంబరువారుగా ఉన్నారు కదా. ఈ విషయం బుద్ధిలో ఉన్నా సరే ఎంత సంతోషము

ఉంటుంది. మీరు మొదట అనంతమైన తండ్రికి చెందినవారిగా ఉండేవారు కదా. పాత్రను అభినయించేందుకు ఇక్కడకు వచ్చారు. భక్తి మార్గములో అనంతమైన తండ్రిని స్మృతి చేస్తూ వచ్చారు ఎందుకంటే వారు స్వర్గ రచయిత. తప్పకుండా స్వర్గ రాజ్యాన్ని ఇచ్చేవారిగా ఉంటారు. ఇది అర్థం చేయించడం చాలా సహజము. వివేకవంతులే అర్థం చేయించగలుగుతారు. వాస్తవానికి వివేకవంతులు బ్రాహ్మణులైన మీరే. మీలో తెలివైనవారు ఎవరైతే ఉన్నారో, వారిలో కూడా నంబరువారుగా ఉన్నారు. ప్రపంచంలోని తెలివైనవారు కూడా నంబరువారుగా ఉన్నారు కదా. ఇక్కడ కూడా ఎవరైతే వివేకవంతులుగా అవుతూ ఉంటారో వారు తప్పకుండా మంచి నంబరును పొందుతారు. ప్రతి ఒక్కరూ మీ హృదయాన్ని ప్రశ్నించుకోండి - మేము ఎంతవరకూ వివేకవంతులుగా అయ్యాము. తండ్రి ఏ విధంగా మురళిని వినిపిస్తారో, అలా అక్కడ మీ మురళి నడువగలదు. మీరు వారికి అర్థం చేయించండి - రుద్ర యజ్ఞానికి మరియు రుద్ర జ్ఞాన యజ్ఞానికి రాత్రికి, పగలుకు ఉన్నంత తేడా ఉంది. రుద్ర జ్ఞాన యజ్ఞాన్ని రచించినప్పుడు దాని నుండి వినాశ జ్వాల వెలువడింది, భారత్ స్వర్గముగా అయ్యింది. కానీ వీరేమో - వినాశనం జరుగకూడదని యజ్ఞాలను రచిస్తారు అనగా స్వర్గ స్థాపన జరుగకూడదన్నట్లు. మరి విషయం తలక్రిందులైనట్లు. అందుకే బాబా అంటారు, నేను వీరందరినీ ఉద్ధరించేందుకు వస్తాను. రుద్ర జ్ఞాన యజ్ఞాన్ని రచిస్తాను. కావున మీరు ప్రతిజ్ఞ చేస్తారు - బాబా, మేము మీ నుండి విని ఇతరులకు వినిపిస్తాము. అచ్ఛా, ఇతరులకు వినిపించండి, కానీ మొదట ఇక్కడ రిపీట్ చేయండి. ఘడియ-ఘడియ రిపీట్ చేస్తేనే ఇక మీరు ఎక్కడైనా అర్థం చేయించగలుగుతారు. ఇవి ఫస్ట్ క్లాస్ పాయింట్లు. ఆ యజ్ఞాలలోనైతే యవలు, నువ్వులు మొదలైనవి వేస్తారు, నా రుద్ర జ్ఞాన యజ్ఞములోనైతే మొత్తం పాత ప్రపంచ సామాగ్రి అంతా స్వాహా అయ్యింది. కానీ ఈ విషయాలన్నీ కొందరి బుద్ధిలో బాగా ధారణ అవ్వవు. తండ్రిని స్మృతి చేయకపోతే బుద్ధి తాళం తెరుచుకోదు. నేనైనా ఏమి చేయగలను? అని బాబా అంటారు. ఈ సమయంలో అందరి బుద్ధి పతితముగా ఉంది, వారిని పావనంగా తయారుచేస్తాను. ఎవరైతే నన్ను స్మృతి చేయరో వారిలో ధారణ జరుగడం సాధ్యం కాదు. బుద్ధి తాళం ఎలా తెరుచుకుంటుంది? స్మృతి ద్వారానే తెరుచుకుంటుంది. తండ్రి అతి ప్రియమైనవారు, వారిని ఎంతగానో మహిమ చేస్తారు. శివబాబాకు ఎంతటి మహిమ ఉంది! శివుని పూజ కూడా జరుగుతుంది, అంటే వారు తప్పకుండా వస్తూ ఉండవచ్చు కదా. ఇంద్రియాలు లేకుండా వారొచ్చి ఏమి చేస్తారు? కావున ఇప్పుడు బ్రహ్మలోకి వచ్చి ఉన్నాను. పిల్లలైన మీరు బాప్ దాదా ఎదురుగా కూర్చుని ఉన్నారు కానీ దేహాభిమానం ఉన్న కారణంగా తండ్రిపై అంతటి ప్రేమ, గౌరవం ఉండదు. తండ్రి ఆజ్ఞానుసారంగా కష్టం మీద నడుస్తారు. అహంకారంలోకి వచ్చేస్తారు. తండ్రి అంటారు - నేను నిరహంకారిని, మీకు ఇంత అహంకారం ఎందుకు వస్తుంది? నేనే తెలివైనవాడిని అని భావిస్తారు. అంత దేహాభిమానం వచ్చేస్తుంది.

ఇప్పుడు ఎవరి పతి అయినా మరణిస్తే అతని దేహము అంతమైపోతుంది, ఆత్మ వెళ్ళిపోతుంది, మళ్ళీ బ్రాహ్మణునిలోకి ఆత్మను పిలుస్తారు. దేహాన్ని అయితే పిలువరు. భావన ఉంచుతారు కాబట్టి భావనకు ఫలము లభిస్తుంది. పతినే తలచుకుంటూ ఉన్నట్లయితే పతి సాక్షాత్కారం జరుగుతుంది. బాబా సాక్షాత్కారాన్ని అయితే చేయిస్తారు కదా. ఇలా ఎంతోమందికి ప్రేమ ఉంటుంది. వచ్చేదైతే ఆత్మయే కదా. ఎవరికైనా తమ భార్యపై ప్రేమ ఉంటే అతని భావనకు ఫలము లభిస్తుంది. అతను భార్యను చూసుకుంటారు. ఏదైనా వస్తువును తీసుకువచ్చి ఆమెకు ధరింపజేస్తారు. ఇలా ఎన్నో జరుగుతూ వచ్చాయి. ఇంతకుముందు చాలా విధిపూర్వకంగా తినిపించేవారు. ఏ విధంగా గణేశుడిని లేక నానక్ మొదలైనవారిని తలచుకుంటే వారి సాక్షాత్కారం జరుగుతుందో, అలా ఎంతోమందికి జరుగగలదు. కానీ ఆ తాళంచెవి ఒక్క బాబా చేతిలోనే ఉంది. తండ్రి అంటారు, ఈ సాక్షాత్కారాల విషయాలు కూడా డ్రామాలో నిశ్చితమై ఉన్నాయి. సాక్షాత్కారాలు చేయిస్తారు, డ్రామా నడుస్తూనే ఉంటుంది, అది ఆగిపోదు. డ్రామాను కూడా బాగా తెలుసుకోవలసి ఉంటుంది. అరే, బాబాపై పూర్తి గౌరవాన్ని ఉంచండి. తండ్రి పట్ల అంతటి గౌరవాన్ని, ప్రేమను ఉంచడం చాలా కష్టం అని భావిస్తారు. ఏమనుకుంటారంటే - వారు నిరాకారుడు కదా, ఇతను వారి రథము, ఇతనితో ఏమి చేయాలి, మేమైతే నిరాకారుడినే స్మృతి చేస్తాము అని అంటారు. అచ్ఛా, నిరాకారుడి ఒడిలోకి వెళ్ళి చూపించండి? ఆ నిరాకారుడితోనే తినండి, తాగండి, మీరు ఇతని వద్దకు ఎందుకు వస్తారు? అప్పుడేమంటారంటే - లేదు బాబా, మీరు వీరిలో ఉన్నారు, మీరే వీరిలో విరాజమానమై ఉన్నారు అని భావిస్తూ నడుచుకుంటాము. ఈ విషయం చాలా కష్టం మీద ఎవరి బుద్ధిలోనైనా ఉంటుంది. మాకు బాబాపై చాలా ప్రేమ ఉంది, మేము ఇన్ని గంటలు బాబాను స్మృతి చేస్తాము అని గొప్పలు చెప్పుకునేవారు చాలామంది ఉన్నారు. బాబా అంటారు, నేను కూడా పూర్తిగా స్మృతి చేయను, నేనొక్కడినే అతి ప్రియమైన కొడుకును, అయినా నేను ఎంతో పురుషార్థం చేస్తాను. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక

పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. అర్పణమవ్వడంతో పాటు మీ బుద్ధిని విశాలంగా చేసుకోవాలి. ఉన్నత పదవి కొరకు బాగా ధారణ చేయాలి మరియు చేయించాలి.

2. తండ్రి సమానముగా నిరహంకారులుగా అవ్వాలి. అహంకారాన్ని వదిలి తండ్రి పట్ల అతి ప్రేమను మరియు గౌరవాన్ని ఉంచాలి. దేహాభిమానంలోకి రాకూడదు.

వరదానము:- యజమానులుగా అయి కర్మేంద్రియాల ద్వారా కర్మలు చేయించే కర్మయోగీ, కర్మబంధన ముక్త భవ

బ్రాహ్మణ జీవితము కర్మబంధనంతో కూడిన జీవితము కాదు, అది కర్మయోగీ జీవితము. కర్మేంద్రియాలకు యజమానులుగా అయి ఏది కావాలనుకుంటే అది, ఎలా కావాలనుకుంటే అలా, ఎంత సమయం కర్మ చేయాలనుకుంటే అంత సమయం కర్మేంద్రియాలతో చేయిస్తూ వెళ్ళినట్లయితే బ్రాహ్మణుల నుండి ఫరిశ్తాలుగా అవుతారు, కర్మబంధనాలు సమాప్తమైపోతాయి. ఈ దేహము సేవార్థము లభించింది, కర్మబంధనాలతో కూడిన లెక్కాచారాల జీవితము సమాప్తమైంది. పాత దేహము మరియు దేహ ప్రపంచపు సంబంధాలు సమాప్తమయ్యాయి, అందుకే దీనిని మరజీవా జీవితము అని అంటారు.

స్లోగన్:- హృదయాభిరాముని తోడును అనుభవం చేయాలంటే సాక్షీ స్వరూప స్థితిలో ఉండండి.